# సీఎం కేసీఆర్‌తోనే తండాల అభివృద్ధి

రూ. 50 కోట్లతో తండాలను అభివృద్ధి చేశాం

అభివృద్ధే బీఆర్ఎస్‌ను మూడోసారి గెలిపిస్తుంది

మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి



సంస్థాన్‌నారాయణపురం : చిమిర్యాలలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

సంస్థాన్ నారాయణపురం,నవంబర్ 25 : గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి ఆ తండాలను అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. మండలంలోని రాచకొండ, కడిలబావితండా, వెంకాంబావితండా, గంగముల తండా, వాచ్య తండా, పోర్లగడ్డతండా ,కడపగండి తండా, చిమిర్యాల, గుడిమల్కాపురం,శేరిగూడెం గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకురాలు పాల్వాయి స్రవంతితో కలిసి శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కేవలం 250 మంది ఓటర్లు ఉన్న వాచ్యతండాను పంచాయతీ ఏర్పాటు చేసి వారికే అభివృద్ధి చేసుకునే విధంగా అవకాశం కల్పించిన ఘనత బీఆర్ఎస్‌కే దక్కింది అన్నారు.మండల వ్యాప్తంగా 13 తండాలను నూతన గ్రామ పంచాయితీలుగా మార్చి రూ.20లక్షలతో గ్రామ పంచాయితీ భవానలు,గిరిజన గురుకుల పాఠశాల ఏర్పాటు చేశామని తెలిపారు.మండలంలోని గిరిజన తండాల్లో రూ.11 కోట్లతో బీటీ రోడ్లు నిర్మించామన్నారు. నారాయణపురంలో రూ.2కోట్లతో సంత్ సేవాలాల్ భవనం నిర్మిస్తామని అన్నారు. 2014 నుంచి 2108 వరకు తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మాత్రమే మునుగోడు నియోజకవర్గం జరిగిందన్నారు. జరగబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ పాల్వాయి స్రవంతి మాట్లాడుతూ రాష్ట్రంలో మళ్లీ రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని సీఎం కేసీఆర్ నాయకత్వంలో హ్యాట్రిక్ విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ వీరమళ్ల భానుమతీ గౌడ్, వైస్ ఎంపీపీ రాజు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కత్తుల లక్ష్మయ్య, ఎంపీటీసీలు శివరాత్రి కవితాసాగర్, దోనూరి స్రవంతి, నరేశ్, కరంటోతు విజయ, సర్పంచులు దోనూరి జైపాల్ రెడ్డి, ఒగ్గు గణేశ్,పాండురంగా నాయక్, దేవిలాల్, శ్రీను, సరుపల్లి శైలజ, నాయకులు మన్నె ఇంద్రసేన రెడ్డి, గడ్డం మురళిధర్ రెడ్డి పాల్గొన్నారు.

### అడుగడుగునా జన నీరాజనం

ఎమ్మెల్యే ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ప్రచారానికి అడుగడుగునా జనం నీరాజనం పలికారు. మహిళలు మంగళహారతులు పట్టి తిలకం దిద్దారు. కోలాట బృందాలు తమ ఆట పాటలతో అలరించారు.పాల్వాయి స్రవంతి గిరిజన మహిళలతో కలిసి సంప్రదాయ నృత్యం చేశారు..



చమిర్యాలలో ప్రచారానికి హాజరైన ప్రజలు, బతుకమ్మ ఆడుతున్న మహిళలు

### బీఆర్ఎస్‌లో చేరికలు

చౌటుప్పల్‌రూరల్, నవంబర్ 25 :మండలంలోని వివిధ పార్టీల నుంచి యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. చౌటుప్పల్ 13వ వార్డుకు చెందిన తోర్పునూరి బాబు గౌడ్, చెరుకు అశోక్‌గౌడ్, శ్రీనుగౌడ్, వెంకటేశ్, అచ్చయ్య, రాము, బోల్లోజు విశ్వరూపాచారి, బోదుల లింగస్వామి, ఎర్రసాని శ్రీను, ఉష్కాగుల వెంకటేశ్, బెదర్కోట వెంకటేశ్, మార్గం రాజు, తోర్పునూరి మల్లేశ్,చంద్రయ్య గౌడ్, కల్లెం నాగరాజు, చొల్లేటి మల్లేశ్ చారి, చౌహన్ శ్రీను, ఎస్కే షరీఫ్,ఎండీ కతర్,కే రాము,చెరుకు శివాజీ తదితరులు బీఆర్ఎస్‌లో చేరిన వారిలో ఉన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, తోర్పునూరి నర్సింహ గౌడ్, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, పాశం సంజయ్ బాబు, గణమోని మల్లేశ్, చెవగోని వెంకటేశ్, చెవగోని మహేశ్ మొగుదాల అంజయ్య తోర్పునూరి సాయి ఉన్నారు.

మునుగోడు : మండల కేంద్రానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు,యువకులు శనివారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ కర్నాటి స్వామియాదవ్,బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బండ పురుషోత్తంరెడ్డి, గ్రామ పంచాయతీ కో–ఆప్షన్ మెంబర్ పాలకూరి నర్సింహగౌడ్, పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి, వట్టికోటి నర్సింహ, ఐతగోని విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

# కూసుకుంట్లను భారీ మెజార్టీతో గెలిపించాలి

- అన్ని మండలాల్లో జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

మునుగోడు, నవంబర్ 25 : నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు శనివారం ముమ్మరంగా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గత తొమ్మిదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు.

గట్టుప్పల్ : బీఆర్ఎస్ మునుగోడు అభ్యర్థి, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కారు గుర్తు పై ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని మండల కేంద్రంలో ఎమ్మెల్యే కూసుకుంట్ల సతీమణి అరుణ, కొడలు స్రవంతి, కూతురు రమ్య శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు అవ్వారి గీత శ్రీనివాస్, చెరుపల్లి భాస్కర్, బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఇడెం కైలాసం, బీఆర్ఎస్ మండల నాయకులు బొడిగె వెంకటేశం, గ్రామ శాఖ అధ్యక్షుడు బండారు చంద్రయ్య పాల్గొన్నారు.

మర్రిగూడ : ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ రాజపేట తండా చౌరస్తాలో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటికీ ప్రచారం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు మారగోని వెంకటయ్య యాదవ్, గ్రామశాఖ అధ్యక్షుడు జంపాల జయప్రసాద్, ఉప సర్పంచ్ చేరుపల్లి ఈశ్వర్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు నున్సావత్ గోపీనాయక్ పాల్గొన్నారు.

చండూరు : చండూరు మున్సిపాలిటీలో కౌన్సిలర్ కోడి వెంకన్న బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఆయన విస్తృత ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కొండ్రెడ్డి యాదయ్య, నాయకులు రావిరాల నగేష్, పున్న సైదులు, చిలుకూరి శ్రీనివాసులు, కర్నాటి శ్రీనివాస్, గుర్రం రాము, గంజి వేణు, పున్న వెంకటేశం, ఏశాల వీరేశం,మేడిపల్లి శంకర్, లక్ష్మయ్య, రాము పాల్గొన్నారు.



మునుగోడు : మండలకేంద్రంలో ఈవీఎంపై కారు గుర్తు చూపించి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



మర్రిగూడ : రాజపేట చౌరస్తాలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



చండూరు : బీఆర్ఎస్ శ్రేణుల ఇంటింటి ప్రచారం

# రాజగోపాల్‌రెడ్డికి ఓటుతో బుద్ధి చెప్పాలి

- మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్, పక్కన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చెరుకు సుధాకర్

చౌటుప్పల్, నవంబర్ 25 : అసెంబ్లీ ఎన్నికల్లో మునుగోడు ప్రజలు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని ఓడించి బుద్ధి చెప్పాలని మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ మండల కార్యాలయంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చెరుకు సుధాకర్ గౌడ్ కలిసి శనివారం విలేకరులతో ఆయన మాట్లాడారు. రాజగోపాల్‌రెడ్డి ఎన్నికల్లో గెలవడానికి ఓటుకు రూ.5 వేలు ఇవ్వాలని చూస్తున్నాడని ఆరోపించారు. బీఆర్ఎస్ పాలనలో గౌడన్నల ఆత్మగౌరవం పెరిగిందన్నారు. గీతా కార్మికుల పన్ను సీఎం కేసీఆర్ రద్దు చేశారని గుర్తు చేశారు.మద్యం దుకాణాల్లో 15 శాతం రిజర్వేషన్ కూడా ఇచ్చారన్నారు. తాటి చెట్టు మీద నుంచి మృతి చెందిన గీతాకార్మికుడికి రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా కల్లు గీతా కార్పొరేషన్ ద్వారా ఎక్స్‌గ్రేషియా కూడా ఇస్తుందన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చెరుకు సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ బడుగు,బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ పార్టీ పనిచేస్తున్నదన్నారు. కారు గుర్తుకు ఓటేసి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. డబ్బు అహంకారంతో ఉన్నా రాజగోపాల్‌రెడ్డికి ఈ ఎన్నికల్లో గౌడ సోదరులు బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్, పెద్దిటి బుచ్చిరెడ్డి, ముప్పిడి శ్రీనివాస్ గౌడ్, సుర్వి మల్లేశ్ గౌడ్, బొంగు జంగయ్యగౌడ్, చౌట వేణుగోపాల్ గౌడ్, ఊడుగు మల్లేశం గౌడ్, ఊడుగు శ్రీనివాస్ గౌడ్, కొయ్యడ శేఖర్‌గౌడ్, ఊడుగు రమేశ్ గౌడ్, కలగోని శ్రీధర్ గౌడ్, నిమ్మల అచ్చయ్యగౌడ్, పంతంగి సాగర్ గౌడ్ పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ చొరవతోనే రైతుబంధు సాయం

- రైతు బంధు సమితి మండల కన్వీనర్ రామకృష్ణ



మర్రిగూడ : సమావేశంలో మాట్లాడుతున్న రైతుబంధు సమితి మండల కన్వీనర్ రామకృష్ణ

మర్రిగూడ, నవంబర్ 25 : సీఎం కేసీఆర్ చొరవతోనే ఎలక్షన్ కమిషన్ రైతు బంధు సాయం విడుదలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని రైతుబంధు మండల కన్వీనర్ బచ్చు రామకృష్ణ తెలిపారు. మండలంలోని రాజపేట చౌరస్తాలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి మేరకు ఈ నెల 28 నుంచి 70లక్షల మంది రైతుల ఖాతాల్లో పెట్టుబడి సాయం పడనుందని వెల్లడించారు. సమావేశంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు రాపోలు యాదగిరి, రైతు బంధు కోఆర్డినేటర్ బండ రమేష్, ఎస్టీ సెల్ మండలాధ్యక్షుడు నున్సావత్ గోపీనాయక్, నాయకులు శిలువేరు చినరాములు, ఎండీ.గౌస్‌పాషా, ఆంబోతు భీంజీ నాయక్, యాదయ్య పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌లో చేరికలు



మర్రిగూడ : బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న జడ్పీటీసీ సురేందర్‌రెడ్డి



నాంపల్లి : గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న రైతుబంధు సమితి మండల కన్వీనర్ రవీందర్ రెడ్డి

మర్రిగూడ, నవంబర్ 25 : మండలంలోని మేటిచందాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మహ్మద్ హుస్సేన్ సహా పలువురు కార్యకర్తలు శనివారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి జడ్పీటీసీ పాశం సురేందర్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అదేవిధంగా కమ్మగూడెం బీజేపీ గ్రామశాఖ అధ్యక్షుడు మార్నేని వినోద్ కుమార్ బీఆర్ఎస్‌లో చేరగా రాష్ట్ర నాయకుడు మునగాల వెంకటేశ్వర్ రావు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు ఊరిపక్క సరితానగేశ్, గండికోట రాజమణిహరికృష్ణ, మాజీ సర్పంచ్‌లు చెర్కు లింగం గౌడ్, మునగాల అంతిరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు ఐతగోని అశోక్ గౌడ్, మార్నేని అంతయ్య పాల్గొన్నారు.

### 70 మంది కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ ఎస్ లో చేరిక

నాంపల్లి : మండలంలోని నర్సింహులగూడెం, నేరెళ్లపల్లి, పెద్దాపురం, ముష్టిపల్లి , రాజ్యాతండా గ్రామాలకు చెందిన 70 మంది కాంగ్రెస్ కార్యకర్తలు శనివారం బీఆర్ ఎస్‌లో చేరారు.వారికి రైతుబంధు సమితి మండల కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సర్పంచ్ బల్గూరి విష్ణువర్ధన్, రమావత్ రవి నాయక్, ఎస్టీ సెల్ మండలాధ్యక్షుడు సఫావత్ సర్దార్ నాయక్, రైతుబంధు సమితి జిల్లా సభ్యులు బెల్లంపల్లి వెంకటేశ్వర్లు, మాల్ మార్కెట్ డైరెక్టర్ నడింపల్లి యాదయ్య, బోయపల్లి చంద్రయ్య , దాసరి తిరుమలేశ్ , దాసరి వెంకన్న ,వీరమల్ల భిక్షం తదితరులు ఉన్నారు.